శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# వైభవంగా చవితి వేడుకలు









వినాయకచవితి వేడుకలను జిల్లావ్యాప్తంగా ప్రజలు వేడుకగా జరుపుకుంటున్నారు. నెల్లూరు నగరంలో భారీ వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేశారు. నప్రతి సెంటర్‌లో విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తున్నారు. వివిద వాహనలపై వివిధ ఆకారాలలో ప్రధాన సెంటర్లలలోఏర్పాటుచేసిన విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. గణేష్ నిమజ్జన ఘాట్ వద్ద అధికారులు అన్ని ఏ ర్పాట్లు చేశారు.

ఫోటోలు: నందా మాల్యాద్రి







## వైసిపి నేతతో టిడిపి నేత మంతనాలు

**కందుకూరు,సెప్టెంబర్19,ప్రభాతవార్త** కందుకూరు పురపాలక సంఘ మాజీ మున్సిపల్ చైర్మన్ దివి లింగయ్యనాయుడుతో టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు వినాయకచవితి రోజు ఆయన స్వగృహంలో సమావేశమైయ్యారు.రెండుగంటలపాటు మంతనాలు జరిపినట్లు తాజా సమాచారం.తెలుగుదేశంలోకి రావాలని ఆహ్వానించినట్లు తెలిసింది.గతంలో రెండు దఫాలు లింగయ్యనాయుడు ఇంటికి నాగేశ్వర రావు వచ్చాడు. గతంలో లింగయ్యనాయుడు 1987లో టిడిపిలోకి వచ్చారు. 2004లో టిడిపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు.మరలా టిడిపిలోకి వచ్చారు.2019ఎన్నికల్లో మాజీమంత్రిమహీధర్‌రెడ్డితో సమావేశం ఏర్పరుచుకుని వైసీపీలో చేరారు.పోతల రామారావుకు వ్యతిరేకంగా పనిచేశారు. ఇటీవల అసంతృప్తితో ఉన్న దివి లింగయ్యనాయుడు తెలుగుదేశం వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

# గిట్టుబాటు ధరపై అసెంబ్లీలో చట్టంతెస్తాం

**మనుబోలు,సెప్టంబర్19,ప్రభాతవార్తః** రాష్ట్రంలో రైతులకు ధాన్యం అమ్మకాలకు సంబందించి గిట్టుబాటుధర కల్పించేందుకు రాబోయే అసంబ్లీ సమావేశంలో చట్టంతీసుకొస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్‌ప్రాససింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.మండలంలోని జట్లకొండూరు పంచాయతి జట్టకొండూరు సత్రంలో మంగళవారం ఉదయం 30లక్షల రూపాయలతో నిర్మించిన సైడ్‌కాలువలు,సిమెంట్ రోడ్లను ప్రారంబోత్సవ చేసి ఆగ్రామ ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్‌యాదవ్ ఏర్పాటుచేసిన సభలో మంత్రి ప్రసంగించారు. ధాన్యం కొనుగోలులో వ్యాపారస్తులు కాని,మిల్లర్స్‌కాని ఎవరు మోసంచేసిన శిక్ష తప్పదని మంత్రి హచ్చరించారు.రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువధరకు కొంటే ఊరుకోమని చెప్పారు.దేశంలో ఏరాష్ట్రంలో ఏముఖ్యమంత్రి చేయని విదంగ వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అబివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని గోవర్ధన్‌రెడ్డి కితాబిచ్చాడు. చంద్రబాబునాయుడ్ని అరెస్ట్‌చేస్తే స్పందనలేదని



ఎక్కడైన దొంగను అరెస్ట్‌చేస్తే పట్టించుకుంటార అని ప్రశ్నించారు.చంద్రబాబునాయుడు అందర్ని దోచుకున్నాడని ఆరోపించాడు.తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చుక్కల భూముల పరిష్కారం చేశాడన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఈనాలుగున్నార ఏళ్ళలో గతంలో ఏ ఎం.ఎల్.ఎ చేయనివిదంగ తాను నిధులుతెచ్చి అబివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేసిచూపించానని కాకాణి గోవర్దన్‌రెడ్డి నొక్కివక్కానించారు.ఉపసర్పంఛ్ ఆవున తులసీరామ్‌యాదవ్ మాట్లాడుతు అన్న కాకాణి గోవర్దన్‌రెడ్డి వల్ల గ్రామంలో అనేక అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలు చేసుకున్నట్లు చెప్పారు.ఈసభలో తులసీరామ్‌యాదవ్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి కాకాణి అరుందతీ వాడలో సిమెంటురోడ్ శిలాఫలకం ఆవిష్కరించారు.తిరిగి మండల పరిషత్ కార్యాలయంలో అదికారులతో రివ్యూచేశారు. ఈసమావేశంలో ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,వైస్ ఎంపి.పిలు తిక్కవరపు వెంకటరమణారెడ్డి, గుండాల చందన,తహసిల్‌దార్ శివకృష్ణయ్య,ఎం.పి.డి.ఒ ప్రసాద్,మండల వైకాప కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి,ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్,ట్రాన్స్‌కో డి.ఇ రవికుమార్‌రెడ్డి, పంచాయతీరాజ్ డి.ఇ సూర్య చంద్రశేఖర్, ఆర్.అండ్.బి డి.ఇ కె సురేఖమ్మ,సొసైటి ప్రసిడెంట్ మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి వ్యవసాయ మండలి అద్యక్షుడు జెట్టి సురేందర్‌రెడ్డి,వై.సి.పి నాయకులు ముంగర రవీంద్రరెడ్డి,కిషోర్‌నాయుడు,బొమ్మిరెడ్డి మధురెడ్డి, బద్దివోలు సర్పంచ్ ఉగ్గుముడి శశిరెడ్డి, మాజీసర్పంఛ్ వి భాస్కర్‌రెడ్డి,ఆవుల రమేష్ యాదవ్,ఆవుల జగదీష్‌యాదవ్,సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ గుంజి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పెనుశిలనృసింహ స్వామికి వైభవంగా సర్ణ గరుడవాహన సేవ



**పెంచలకోన(రాపూరు),సెప్టంబరు19ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామికి మంగళవారం బంగారు గరుడ వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం స్వామి వారి



మూలమూర్తికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి, చందనాలంకారం చేశారు. అనంతరం గోపూజ నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థానమండపంలో నృసింహ హొమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని స్వర్ణ గరుడ వాహనంపై వుంచి బోయిలు,భక్తుల గోవింద నామస్మరణల మద్య వైభవంగా స్వర్ణ గరుడవాహన సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన ,వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా స్వామి వారి పూజా,ఆలంకరణ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.

# చవితి వేడుకల్లో పాల్గొన్న మేయర్, కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాల్లో మేయర్ పొట్లూరి స్రవంతి, కమీషనర్ వికాస్ మర్మత్ సోమవారం పాల్గొని పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు చేపట్టిన కార్యక్రమాలు విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్‌లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం శుభపరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల నడమ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని కోరుతూ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు సత్తార్, కరిముల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణేష్ పూజ

**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో వినాయకచవితిని పురస్కరించుకుని గణేశుడి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీమంత్రి పొంగూరు నారాయణ పాల్గొని చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబునాయుడు కేసులో వాదనలు తీర్పు ఆయనకు అనుకూలంగా వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. షేక్ అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ వినాయకచవితి పండుగ ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో జరిగే పరిస్థితులు ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, చంద్రబాబుకు బెయిలు రావాలని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించామన్నారు. బెయిలు రావడం ఆలస్యం అవుతుందోమో కాని చివరగా ధర్మమే గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, పనబాక భూలక్ష్మి, కప్పిర రేవతి, కనపర్తి గంగాధర్, పొత్తూరి శైలజ, ప్రమీల, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్దంగా నిమజ్జన ఏర్పాట్లు

**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలోప్రణాళికబద్దంగా అన్ని ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ అదికారులను ఆదేశించారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని నిమజ్జనం ఘాట్ వద్ద ఏర్పాటు పనులను కమీషనర్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నిమజ్జనం కార్యక్రమం కోసం ఘాట్ వద్ద భారీ క్రేన్‌లు, మరబోట్లు, బారికేడ్ల ఏర్పాటు, రాత్రి పూట లైటింగ్, సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ట్రాఫిక్ కంట్రోల్



నిమిత్తం మైక్ అనౌన్స్‌మెంట్ తదితర వసతులు కల్పించామని తెలిపారు. పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కేటాయించి ట్రాక్టర్లు, చెత్త సేకరణ ఆటోలతో ఘాట్ ప్రాంగణం నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించనున్నామని కమీషనర్ వివరించారు. నిమజ్జనం జరిగే చెరువు ప్రాంతంలో ఆకులు, పూలు, ఇతర వ్యర్థాలు వేయకుండా భక్తులకు సూచనలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఘాట్ ప్రాంగణం వద్ద అన్ని రక్షణా చర్యలతో పాటు భక్తుల కోసం మంచినీటి సౌకర్యం కల్పించాలని కమీషన్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసే నిమజ్జన విగ్రహాలను ప్రణాళికాబద్దంగా ఘాట్ ప్రాంతానికి తీసుకొచ్చేలా అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాలింటీర్లతో సమీక్షా సమావేశం



ఉదయగిరి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త: ఉదయగిరి మండలంలోని దాసరిపల్లి పంచాయితీ సచివాలయం సిబ్బంది ,వాలింటీర్లతో ఉదయగిరి మండల కన్వీనర్ గానుగుపంట ఓబుల్‌రెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గృహసారదులు సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకమై ఉండాలని అన్నారు. పంచాయితీ పరిధిలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత వాలింటర్లదేనని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసే రాబోయే రోజులలో వైసిపికి మంచి ఫలితాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో కల్లూరు కృష్ణారెడ్డి, దాసరిపల్లి సర్పంచ్ గౌస్‌మొహుద్దీన్, ఎంపిటిసి షేక్ సుబాన్, సచివాలయ కన్వీనర్ నారపరెడ్డి, వైకాపానాయకులు ఇస్మాయిల్, మేరం పెద్దసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోలహలంగా ఉట్టి మహోత్సవం

**బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** వినాయకచవితి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని లైలాకాన్వెంట్ వీధిలో వ్యాపారస్తులు కోలహలంగా ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు పెద్దలు అందరు ఉట్టి మహోత్సవంలో పాల్గోని ఉట్టి కొట్టారు. ఉట్టికొట్టే సమయంలో గణేష్ మహరాజ్‌కి జై అంటు నినాదాలు చేస్తు, రంగునీళ్ల చల్లుకుంటు ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు.

## నేడు ఇందుకూరుపేటలో జగనన్నకు చెబుదాం

**ఇందుకూరుపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ బుధవారం ఇందుకూరుపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం ప్రజా సమస్యలపై నిర్వహించు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీడీఓ కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరిం చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## నేడు ఇందుకూరుపేటలో జగనన్నకు చెబుదాం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహిస్తారని జడ్పీ సీఈఓ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు తమ సమస్యలపై అర్జీలను జిల్లా కలెక్టర్‌కు అందజయాలని ఆయన కోరారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** : ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరుగుతున్న అత్యవసర పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నేడు పదకొండవ రోజు కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలేనిరాహార దీక్షలు కొనసాగాయి. సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై స్పందించి ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని లేదంటే తెలుగు రాష్ట్రాలలో బీజేపీ నేల మీద బీజేపీ అగ్రనేతలు అడుగుపెట్టలేరని, ఎస్సీ వర్గీకరణ పెట్టని పక్షాన ఎంతటి త్యాగానికైనా మాదిగలు సిద్దపడతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కోకన్వీనర్ కొళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్పీ నాయకులు తాళ్లూరి శేషయ్య మాదిగ, తిరుపతి పెంచలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రొకరొకల మురళి, మస్తాన్, కే.మణి, చిదదల పెంచలయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు కొవ్వొత్తులతో నిరసన



**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త–వైద్యం:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నెల్లూరు రూరల్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుమహిళా విభాగం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసనలో నెల్లూరు జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, తెలుగుమహిళా అధ్యక్షురాలు కొండూరు వనజారెడ్డి, పి అరుణమ్మ, తనూజ, దేవి, కరిమ, కె అరుణ, కోటేశ్వరి, మొబీనా, దేవిశ్రీ, నారాయణమ్మ, విజయలక్ష్మి, కే బుజ్జమ్మ, సువైనారెడ్డి, ప్రమీల, సెల్వి, ఎం సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ గణేష్ చతుర్ధివేడుకలు



**వరికుంటపాడు, సెప్టంబర్19, ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగ మండలంలో అనేక గ్రామాలలో గణేష్ చతుర్ధివేడుకలను ఘనంగ నిర్వహిస్తున్నారు. తోటలచెరువుపల్లి గ్రామంలో ఎస్.టి కాలనీనందు స్దానిక పెద్దలు దాసరి ఎర్రవోబయ్య, మాలకొండరావు ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిరోజు విగ్రహప్రతిస్టాపనతో ప్రారంభమై రెండవరోజు మంగళ వారంకూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారికి వివిదరకాల పిండివంటలను సిద్దంచేసి నైవేద్యాలు సమర్పించారు. మహిళలు అత్యధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి పొంగళ్ళు కాయాకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రామాలు చేశారు. ఈకార్యక్రమంలో యువకులు మదన్, కేషవ్‌కుమార్, అజయ్‌కుమార్, అశోక్‌కుమార్, పూర్ణచంద్ర, తేజ, మాచర్ల, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటిపరీక్షలు

వరికుంటపాడు, సెప్టంబర్19, ప్రభాతవార్త : జిల్లా అందత్వ నివారణసంస్త ఆద్వర్యంలో తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులకు ప్రధానోపా ద్యాయుడు పి మాలకొండయ్య ఆద్వర్యంలో విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగపి. ఎం. ఒ. ఓ కోటేశ్వరరావు కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను అందించేందుకు సిఫారసు చేశాడు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాద్యాయుడు పి మనోహర్, ఇతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6వ రోజుకు చేరిన నిరసన దీక్షలు సంఘీబావం తెలిపిన జనసేన నేతలు

**కందుకూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త** : నారా చంద్రబాబునాయుడు అరెస్టు సరికాదంటూ వైసీపీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ విషయంలో జగన్ చర్యలను ఆ పార్టీ నేతలే బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 6వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పార్టీలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్నారని, ఎక్కడ చూసినా వివిధ వర్గాలప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్‌ను జైల్లో పెడితే టిడిపి భూస్థాపితం అవుతుందని జగన్‌రెడ్డి కలలు కంటున్నారని, అదంతా ఆయన భ్రమ అని అన్నారు. టిడిపిని అణగదొక్కడం ఎవరికి సాధ్యం కాదన్నారు. జనసేన నియోజకవర్గ ఇనార్చి పులి మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేకత ఓటు చీలనివ్వబోమని తమ నాయకుడు పవన్‌కళ్యాణ్ పదేపదే చెబుతున్నారని, అందులో భాగంగానే రాబోయే ఎన్నికల్లో టిడిపితో కలిసి ఎన్నికలకు వెళతామని చెప్పారని గుర్తుచేశారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, విశ్వనాథపురం సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. నాయబ్‌రసూల్, ప్రసాద్, మాల్యాద్రి, రంగయ్య, నరసయ్య, రామారావు, బ్రహ్మారెడ్డి, లక్ష్మీనరసింహం, వీరాస్వామి, సోంపల్లి మనోహర్, కొండయ్య, నారాయణ, మహేష్, సీనియర్ నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రఫీ, నాదెళ్ల వెంకట సుబ్బారావు, నరేంద్ర, గోచిపాతల మోషే, పొడపాటి మహేష్, రెబ్బవరపు మాల్యాద్రి, నర్సింగరావు, వద్దేళ్ల రవిచంద్ర, చుండూరి శ్రీను, సలాం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం

**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం తెల్వాఆరు జాము వరకు కోవూరు పురవధుల్లో గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. అంతకుముందు ఆలయంలో దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వినాయక చవితి ఉత్సవాలు



**రాపూరు, సెప్టంబరు19ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకలను మండలంలోని ప్రజలు భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. భారతీయ సంస్కృతిలో ప్రదమ స్థానం వినాయకునిదే, ఏ శుభకార్యం ప్రారంభించాలన్న ముందుగా వినాయకుని పూజతోనే ప్రారంబిస్తారు. అటువంటి స్వామి వారి పండుగ అయిన వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రమైన రాపూరులోని కాపువీది ,శివాలయం, సిద్దలయ్య సెంటర్, దర్గా తోట, కొత్తపేట, రైస్‌మిల్లు సెంటర్, తూర్పు ఆగర్తకట్ట, పడమర ఆగర్తకట్ట, రాపూరులోని పాత, కొత్త హరిజన వాడలు, ఆరుందతీయ వాడలలో గణనాదుని పెద్ద, పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేశారుమండలంలోని అన్ని గ్రామాలలో సైతం స్వామి వారి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. రెండవ రోజైన మంగళవారం రాపూరులోని కొత్తపేట, ఈదల చేరువు సెంటర్‌లో, లక్ష్మీపురంలోని విగ్రహాల వద్ద అన్నదానకార్యక్రమం నిర్వహించారు, కాపు వీదిలో నిర్వహించిన ఉట్టి మహోత్సవం కార్యక్రమంలో యువకులు ఒకరిపై ఒకరురంగులు చల్లుకుంటా ఉత్సాహంగా ఉట్టి మహోత్సవంలో పాల్గొన్నారు. మద్దెలమడుగులోని క్రిష్ణ మందిరంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు మద్దెలమడుగులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీఅయ్యప్ప స్వామివారి ఆలయంలో వున్న వినాయకునికి వినాయక చవితి సందర్బంగా అభిషేకం, ప్రత్యేక ఆలకంరణ, పూజలు నిర్వహించారు. అలాగు మండలం లోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం



**బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** మహిళా బిల్లు 2010లో ఆమోదం పొందిది, లోక్‌సభలో ఆమోదం లబించక 13 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును నారీశక్తి వందన్ పేరుతో ఈనెల 19 వ తేదిన భారతప్రధాని నరేంద్రమోడీ చొరవతీసుకొని లోక్‌సభలో మహిళా బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని ప్రపంచ మానవహక్కుల సంఘం చైర్మన్ మూరంరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన స్దానిక విలేఖర్లతో మాట్లాడుతు త్వరలో లోక్‌సభ, రాజ్యసభల ఆమోదంతో అమలులోకి రావడం ద్వారా వేలాది మంది మహిళలు పార్లమెంట్‌లో, శాసనసభలో ప్రాతినిద్యం పొందుతారని అన్నారు. ప్రస్తుతం బారతదేశ చట్టసభలలో మహిళలు ప్రాతినిద్యంలో ప్రపంచంలో క్రింద నుండి 20 వస్దానంలో ఉనామని అన్నారు. రౌండా, క్యూబా, నికరాగువా, మెక్సికో, న్యూజిల్యాండ్ దేశాల చట్టసభలలో మహిళలు 50 శాతానికి మించి ఉన్నారని అన్నారు. మనదేశంలో 15 శాతం లోపే ఉండడం శోచనీయమని చెప్పారు. 2029 నుండి దేశవ్యాప్తంగా చట్టసభలలో మహిళలు ప్రాతినిద్యం 33 శాతం అమలు కానుందని హర్షం వ్యక్తం చేశారు. 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్దానిక ప్రభుత్వాలాలలో 33 శాతం మహిళ రిజర్వేషన్ ఉండడం వలన 7 లక్షల మంది మహిళలు నాయకత్వ స్దానాలలోకి వచ్చారని అన్నారు. దీని వల్ల మహిళా సాధికారత సాద్యమౌతుందని అన్నారు. 128 వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళా బిల్లు అమలులోకి వస్తే ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 82 మంది మహిళలు 181 మందికి చేరుతారని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు సమైక్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతరెండు దశాబ్దాలుగా ఉన్న మహిళల స్వప్నం సాకారం అవుతుందని పేర్కున్నారు.

## గోళ్ళవారిపల్లిలో నిరసన

**వింజమూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం దారుణమని మంగళవారం నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ గోళ్ళవారిపల్లిలో టిడిపి నేతలు, బాలకృష్ణ అభిమానులతో నిరసన తెలిపారు. ముందుగా టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావ్ విగ్రహానికి అభిమాన సంఘ నాయకులు షేక్ షరీఫ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పక్ష నాయకులపై కక్షధోరణి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. విజనరీకలిగిన నాయకుడిపై అక్రమకేసులతో కక్ష సాధించడం దారుణమన్నారు. చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండాది మాల్యాద్రిరెడ్డి (రాణా), మాజీ ఎంపిటిసి సభ్యులు మండాది రాఘవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశ్వర్లు, డబ్బుగొట్టు వెంకటేశ్వర్లు, వెంగయ్య, కృష్ణమూర్తి, మస్తాన్, చెరుకూరి వెంకటేశ్వర్లు ,పత్తిపాటి పుల్లయ్య, గోళ్ళ వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు పంపిణీ

**వింజమూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో వినాయకచవితిని పురస్కరించుకొని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మండలంలోని విగ్రహాల ఏర్పాటు చేసిన వారికి 8వేల లడ్డు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నివాసంలో వినాయకచవితి పర్వదినాన పూజలు నిర్వహించి పూజల అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాలకు మేకపాటి తన ప్రతినిధులతో లడ్డు పంపిణీ చేశారు.

## వింజమూరు లో అన్న దానం

**వింజమూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గురజాల వెంకటాద్రి నాయుడు–శేషమ్మ నగర్‌లో వినాయకచవితి సందర్భంగా రెండవ రోజు భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ గురజాల వాసు నాయుడు మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ తమ ప్రాంతంలో చవితి ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం ఉధృతంగా పోరాటం చేస్తాం



**రాపూరు, సెప్టంబరు19ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం ఉధృతంగా పోరాటం చేస్తామని ఎంస్సీ ఎమ్మార్పిఎస్ జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుమంగళవారం రాపూరు తహశిల్దార్ కార్యలయం బయట ఎంఎస్సీ రాపూరు మండల ఇన్‌చార్జ్ చింతగుంట అంకయ్య మాదిగఆధ్వర్యంలో రిలే నిరాహార ధీక్షలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎంఎస్సీ నేతలు మాట్లాడుతూ ఈ నెల 18వతేది నుండి 22వ తేది వరకు పార్లమెంటు అత్యవసర సమావేశాలు జరుగుతున్నందున ఈ సమావేశాల లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి వారు డిమాండ్ చేశారు. పాలక, ప్రతిపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీలుఎస్సీ వర్గీకరణకు కృషి చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై స్పందించిప్రస్తుతం జరుగుతున్న సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని, లేదంటే తెలుగు రాష్టాలలో బిజేపిపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పార్లమెంటు సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ ప్రవేశపెట్టాలనికోరుకునే ప్రతి మాదిగ..మాదిగ ఉపకులాల పెద్దలు ఉద్యమంలా దీక్షలకు తరలిరావాలన్నారు. ఈ రిలే దిక్షలలో తూమాటి వెంకటరమయ్య మాదిగ, కాకుమూరి సీనయ్య మాదిత, గోనను పల్లి శ్రీను మాదిగ, చనుమూరు వెంకటేష్‌మాదిగ, ఒరుపల్లి మురళీ మాదిగ, వానా దయాకర్ మాదిగ, వెల్లటూరి రవి మాదిగ, వంగపాటి పెంచలయ్య మాదిగ, కుంచం వేమయ్య మాదిగ తదితరులు పాల్గోన్నారు.

## ఏపీఎంఎఫ్ జిల్లా కన్వీనర్‌గా ఇసనాకుల

**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త–వైద్యం:** నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) అడహక్ కమిటీ ఇసనాకుల మల్లిఖార్జున్ నియమించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కమిటీలో కో కన్వీనర్లుగా పి ప్రసాద్, డేవిడ్, జిటి మౌంట్‌బాటన్, శ్రీహరి, మహమ్మద్‌రఫీలు ఎన్నికయ్యారన్నారు. గతంలో ఏపీడబ్యూజేలో కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎంతో కృషి చేశానని తెలిపారు. పూర్తి కమిటీని త్వరలో ప్రకటిస్తానని ఆయన వెల్లడించార. అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్కరిని ఈ కమిటీలోకి ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఆణిముత్యంలాగా చంద్రబాబు బయటకు వస్తారు



**కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** : టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ఎవరు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఆణిముత్యంలాగా బయటకు వస్తారని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో మంగళవారం కావలి టిడిపి కార్యాలయం వద్ద 6వ రోజు నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ దీక్షకు జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. టిడిపి నాయకులు నేను సైతం బాబు కోసం అనే బోర్డును ఏర్పాటు చేసి సంతకాలు చేశారు. అనంతరం మాలేపాటి మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో 2 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 58 వేల మందికి ఉద్యోగాలు రావడం జరిగిందన్నారు. మిగిలిన వారికి కూడా ఉద్యోగవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంత పెద్దఎత్తున చంద్రబాబునాయుడు ఉద్యోగాలు కల్పిస్తే స్కిల్‌డెవలప్‌మెంట్‌లో ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారని విమర్శించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా అమెరికాలో కూడా నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ఈ అన్యాయంపై దేశం మొత్తం బాధపడుతుందన్నారు. టిడిపి, జనసేన పొత్తుతో వైసిపి నాయకులకు, సియం జగన్‌రెడ్డి గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో 175కు 175 సీట్లు గెలిచి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుని తీరుతామని చెప్పారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి లిక్కర్ కేసు కోసం చంద్రబాబు, నారా లోకేష్ చుట్టు ఎన్నో సార్లు తిరిగారన్నారు. టిడిపిలో చేరేందుకు ఆనాడు మంత్రి నారాయణ చుట్టు ఎన్నిసార్లు తిరిగావో అందరికి తెలుసునన్నారు. మా నాయకుడు మీద ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాలా దోచుకుంటున్నది ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే అక్రమార్జనకు అంతం లేకుండాపోతుందన్నారు. ఈ అక్రమార్జనతో రానున్న ఎన్నికలలో వంద కోట్లు కాదు 200 కోట్లు ఖర్చు పెట్టినా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గెలిచే ప్రసక్తే లేదని హెచ్చరికలు చేశారు. మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిని అడ్డంపెట్టుకొని అక్రమంగా కోట్లు కొల్లగొట్టాడని ఇప్పుడు ఆయనను కూడా ఎమ్మెల్యే పక్కకు నెట్టేశాడని తెలిపారు. ఈ రిలేనిరాహార దీక్ష శిబిరంలో టిడిపి పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుయువత, టిఎన్‌టియుసి, టిఎన్‌ఎస్‌ఎఫ్, జనసేన పార్టీ నాయకులు, కావలి నియోజవర్గ టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండాపురంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

**కొండాపురం, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండాపురం మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు మండల కేంద్రమైన కొండాపురం బిసి కాలనీలో వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వినాయక స్వామిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## వినాయక చవితి వేడుకలకు మాలేపాటిని ఆహ్వానించిన గ్రామస్తులు



**కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీలోని పెద్దహరిజనవాడ, జువ్విగుంటపాళెం అరుంధతీయవాడ గ్రామస్తులు బుధవారం జరుగుతున్న వినాయక చవితి వేడులకు హాజరుకావాలని మంగళవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి నాయకులు తాళ్ళపాళెం మాజీ ఎంపిటిసి మక్కి శ్రీహరి, రైతు విభాగం అధ్యక్షులు పులి సుధాకర్, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురం మండలంలో వినాయక చవితి వేడుకలు



**సైదాపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** : మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైదాపురం, మొలకలపూండ్ల చాగణం, ఊటుకూరు, కలిచేడు, మర్లపూడి పలు గ్రామాల్లో మండపాలల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ అలంకరణలతో మండపాలు ముస్తాబైనాయి జైబోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ చిన్నా పెద్ద తేడా లేకుండా చిందులేస్తూ వేడుకగా జరుపుకుంటున్నారు. చాగణం గ్రామంలో పొద్దుటూరు నుంచి తీసుకొచ్చిన విగ్రహం విశేష అలంకరణతో ఆకట్టుకుంది.

## భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు



**బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో వాడవాడలా వినాయక విగ్రహాల్ని నెలకొల్పి ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో ఈ ఏడాది పోటీపడి విగ్రహాలను నెలకొల్పడం విశేషం.

## ఎండిఓ కార్యాలయంలో రికార్డు గదిలో తప్పిన ప్రమాదం



**బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో రికార్డు గదిలో మంగళవారం శ్లాబ్ పెచ్చులూడి కిందపడ్డాయి. ఆసమయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం త ప్పింది. మండల పరిషత్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది అభద్రతాభా వంతో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరిక మేరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఈ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ భవన దుస్థితిని చూసి దీనిస్థానే నూతన భవనానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ ఇప్పటి వరకు కార్యాచరణకు నోచుకోలేదు. ఇకనైనా శాసనసభ్యులు చొరవ చూపి ఎంపిడివో కార్యాలయ భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేసేదా నికన్నా శాశ్వితంగా నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## బోగోలు బిట్-2 సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో



**బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్-2 సచివాలయాన్ని ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు సిబ్బంది హాజరు, పలు పాలనాపరమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## ముసునూరులో అంబరాన్నంటిన వినాయక చవితి వేడుకలు



**కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిదిలోని ముసునూరు వినాయక కాలనీలో శ్రీ లక్ష్మి గణపతి వెంకటేశ్వర ఆలయ ట్రస్ట్ బాధ్యులు మర్లపాటి నందికొండయ్య స్వామి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 20 అడుగుల ఎత్తు, 12 అడుగుల వెడల్పుతో వినాయకుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేసి అందరిని ఆకర్షించే విధంగా రూపొందించారు. ఈ వినాయక విగ్రహాన్ని చూసేందుకు భక్తులు, ప్రజలు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 600 మందికి అన్నదానం చేశారు. ఈ ఆలయ పరిసర ప్రాంత అంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలి



**కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల్లో నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ కర్నూలు జిల్లా మంత్రాలయంలో గురురాఘవేంద్ర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు



**కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** వినాయక విగ్రహాల నిమర్జనానికి కావలి రూరల్ మండలంలోని సముద్ర తీర ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని కావలి రూరల్ ఎస్ఐ సుమన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా కావలి, పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంట, కొత్తసత్రం,చెన్నాయపాళెం సముద్ర తీరాలలో నిమర్జనానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నిమర్జనాలు ప్రశాంతంగా జరిగేలా భక్తులు సహకరించాలని కోరారు. ఈ నెల 20,22,24,26 తేదిలలో వినాయక విగ్రహాల నిమర్జనాలు ఎక్కువగా వుంటాయని తెలిపారు. విగ్రహాలు తీసుకొచ్చేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. మహిళలు, చిన్నపిల్లలు సముద్ర స్నానాలకు వస్తారని తెలిపారు. వారిని ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు.ఈ నిమర్జన కార్యక్రమం సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ముస్లీం మైనార్టీల రిలేనిరాహారధీక్షలు



కలిగిరి,శప్టెంబర్19, ప్రభాతవార్త;మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సోమవారం ఉదయగిరి నియోజకవర్గ ముస్లీంమైనార్టీ నాయకులు రిలేనిరాహారధీక్షల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలమేరకు ఈనాడు ఈదీక్షల్లో పాల్గొన్నామన్నారు.వేలాదిమంది విధ్యార్థుల భవిష్యత్‌కోసం బాబు ముందుచూపుతో స్కిల్‌డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి ఈనాడు ఎందరికో ఉద్యోగాలు కల్పించినందుకు ఈనాడు బాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్‌చేసి జైల్లో పెట్టడం అక్రమం అన్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేవం పార్టీ కష్టపడకుండానే ప్రజలు తెలుగుదేశంపార్టీని గెలిపించేందుకు జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పనులు చేశారన్నారు. అక్రమ అరెస్ట్‌లు బాబును ఏమి చేయలేరని రాష్ట్రప్రజలు బాబు వెంట ఉన్నారన్నారన్నారు.

## పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖ ఏరియా పశు వైద్యశాల కోవూరు సబ్ డివిజన్ పరిధవిలో ఉన్న చౌకచర్ల గ్రామీణ పశువైద్య కేంద్రాన్ని మంగళవారం పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేలా పశు వైద్యులు, పశు సహాయకులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందించే వివిధ పథకాలను వారికి అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడి రైతులు మక్కువ చూపేలా వారిలో మరింత అవగాహన పెంచాలన్నారు. ప్రధానంగా సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించి సకాలంలో పశువులకు టీకాలు వేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సబ్‌డివిజన్ పరిధిలోని పశు వైద్యులు వారి వారి పరిదిలో ఉన్న ఆర్‌బీకేలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి పశు సహాయకుల పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ జేవీ చంద్రమోహన్, పశువైద్య సహాయకులు షేక్ పర్వీన్, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన గృహ నిర్మాణాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ప్రభుత్వం అందించే ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా నూరు శాతం నిర్మాణాలు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే వారిపై తగు చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, తదితరులు ఉన్నారు.

## మండల వైసీపీ కన్వీనర్‌గా నలుబోలు



**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం వైసీపీ కన్వీనర్‌గా పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ సీడీసీ చైర్మన్ నలుబోలు సుబ్బారెడ్డిని వైఎసానసపర్ కాంగ్రెస్ పార్టీ నియమించింది. గత సంవత్సర కాలంగా మండలంలో వైసీపీ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసేలా దృష్టి సారించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు వైసీపీ గెలుచుకునేలా తగు చొరవ తీసుకున్నారు. సుబ్బారెడ్డిని మండల కన్వీనర్‌గా ఎంపిక చేయడం పట్ల అభిమానులు, కార్యకర్తలు , సన్నిహితులు సంతోషం వ్యక్తం చేశారు.

## బాలింతలు,గర్బవతులు పోషకాహారం ఎక్కువ తీసుకోవాలి



**బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రేబాల సెక్టార్ పరిదిలోని ఇస్కపాళెం పంచాయితీ పోలినాయుడు చెరువు అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.శకుంతల ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె తల్లులకు,గర్భవతులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతిరోజు మనం తినే ఆహారంలో పిండిపదార్దాలు,మాంసకృతులు, కొవ్వు లు,నీరు, విటమిన్లు, ఖనిజ లవణాలు ఉండేలా చూసుకోవాలని వంట ఏలా చేసుకోవాలని అనే విధానం గురించి కూడా ఆమె వివరించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం కూరగాయలు వాడాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు లబ్దిదారులకు అందజేశారు. రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే పోషకాహారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గర్బవతులు ఎక్కువ పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. బిడ్డకు పాలుఏ ఇచ్చే బాలింత కూడా ఎక్కువ పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలు,మదర్స్ పాల్గొనడం జరిగింది.

## అమెరికాలో బాబుతోనే మేము నిరసన ర్యాలీలో మాలేపాటి రమేష్‌నాయుడు




**కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** అమెరికాలోని టెక్సాస్ రాజధాని అస్టిన్‌లో ప్రవాంసాంధ్రులు కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తమ్ముడు మాలేపాటి రమేష్‌నాయుడు తానా సంస్థ ఆధ్వర్యంలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మంగళవారం జరిగిన బాబుతోనే మేము నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. డౌన్‌డౌన్ సియం, ఉయ్‌వాంట్ జస్టిస్ అంటూ వీధులలో నినాదాలు చేశారు. చంద్రబాబు విడుదలయ్యేంత వరకు నిరసన ర్యాలీలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద పూజలందుకుంటున్న గణనాధుడు



కావలి రూరల్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త కావలి పట్టణం బాలకృష్ణారెడ్డినగర్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విగ్రహ కమిటీ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కావలి, మండల అధ్యక్షులు పుత్తూరు సుధాచారి, ప్రధాన కార్యదర్శి తెళ్ళం నరేంద్రాచారి, శ్రీముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ట్రస్ట్ అధ్యక్షులు అన్నవరపు శ్రీనివాసాచారి, కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వాడవాడలా వినాయకచవితి వేడుకలు



**జలదంకి, సెప్టంబర్19, ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకలు జలదంకి మండలంలో ఘనంగ జరుగుతున్నాయి.వాడ,వాడల ఆయా కూడల్లలో గణనాదుని విగ్రహాలను ఏర్పాటుచేసి విశేషపూజలు నిర్వహిస్తున్నారు.తీర్థప్రసాదాల వినియోగం,రాత్రివేళల్లో భజనలు,కోలాటాలు వంటి సంస్కృతికి కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు పల్లెల్లో సందడివాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటు న్నారు.విగ్రహాలను సుందరంగ అలంకరించడం,పరిసరప్రాంతాలలో విద్యుత్‌దీపాలంకరణలతో మిరిమెట్లుగొలుపుతున్నాయి. బాణాసంచా ఏలుళ్ళు మేళతాళాలతో ఒకరి,కొకరు పోటీలుపడి యువత కేరింతలు కొడుతున్నారు.అన్నదానాలు ఏర్పాటు ప్రత్యేకంగ ఆకట్టుకుంటుంది. ఒకరకంగ చెప్పాలంటే గ్రామాలలో ఆద్యాత్మికశోభ సంతరించు కుంది.బయటి ప్రాంతాలకు తరలివెళ్ళిన విద్యార్దులు,ఉద్యోగులు వలసకూలీలు వినాయక సందర్భంగ స్వంతగ్రామాలకు తరలివచ్చి వేడుకలు ఘనంగ జరిగేందుకు తమవంతు సాయమందిస్తు దిగ్విజయం జేస్తున్నారు. విగ్రహాల ఏర్పాటునుంచి ఉత్సావాలు,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో నిబందనలు తప్పక పాటింటి సహకరించాలని ఎస్.ఐ ఆదిలక్ష్మి తనదైనశైలిలో గస్తీతిరుగుతున్నారు.అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తు పర్యవేక్షిస్తున్నారు.మొత్తంమీద ఈవినాయక చవితి వేడుకలు మండలంలో ఘనంగ జరుపుకుంటున్నారు.

## విద్యుత్ అదనపు చార్జీలు వినియోగదారుల నడ్డివిరుస్తున్నాయి



**జలదంకి, సెప్టంబర్19, ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ అదనపు చార్టీల వడ్డనతో వినియో గదారులపై భారంమోపు తుందని సి.పి.ఎం జిల్లాకమిటి సభ్యుడు తాళ్ళూరు మాల్యాద్రి పేర్కొన్నా రు.మంగళవారం స్తానిక సురే చెంచురెడ్డి భవన్‌లో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మండిపడ్డారు.ఫిక్సుడ్‌చార్టీలు, గతంలో ఇందనం చార్జీలు వసూలు వంటివి ఎపుడులేనివిదంగ వసూలుచేయడం దుర్మార్గమైనదిగా అభివర్ణించారు.అంతేకాకుండ గడచిన 2014,2019 కాలంలో వినియోగం ఎక్కువైతే తక్కువచార్జీలు వసూలుచేశాము ఆసర్‌చార్జీలు ప్రస్తుత కాలంలో కట్టాలంటు విత్తిడి తేవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు.అసలే అదిక ధరలు,ని త్యావసర సరకుల రేట్లుపెరుగుదల తదితరాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఈచార్జీలు సరైనచర్య కాదని ఆయన తప్పుబట్టారు.స్పాట్ మీటర్ల ఏర్పాటు రైతులకు గుదిబండలాంటాదని ఆప్రయత్నాన్ని మానుకోవాలని డిమాండ్‌చేశారు.కేంద్రప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి ఆదాని లాంటి వారికి లాభంచేకూర్చే ప్రయత్నాలను మానుకోకుంటే గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎలా ప్రజాపోరాటాలను రుచి చూసిందో అదేతరహా జగన్‌ప్రభుత్వంకూడా అనుభవించక తప్పదని ఆయన స్పష్టంచేశాడు చేశాడు.త్వరలో దీనపై పాదయాత్రకు శ్రీకారంచుడుతామ ని ఈసందర్బంగ తాళ్ళూరు హెచ్చరించాడు.ఈసమావేశ:లో మేలంగి అంతోని పోల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై కరపత్రాల పంపిణీ



**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఎలా అక్రమంగా అరెస్టు చేశారో, ఆ వివరాలను వెల్లడించే కరపత్రాలను రూరల్ నియోజకవర్గాల ప్రాంతాల్లోని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్ స్థానికులకు అందిస్తూ ప్రచారం చేశారు. మంగళవారం రూరల్ నియోజకవర్గంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు సాబిర్‌ఖాన్ 18, 19 డివిజన్లలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుని కావాలనే అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని, స్కిల్ డెవలప్‌మెంటు సంస్థతో పనిచేసిన డిజిటెక్ అధినేత ఇచ్చిన కాగిత రూప ఆధారాలతో అది తేటతెల్లం అయిందని పేర్కొన్నారు. ఏది ఏమైనా ఆఖరికి న్యాయమే గెలిచి చంద్రబాబు బయటకు వస్తాడనే ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరు మురళినాయుడు, మదన్మోహన్‌రెడ్డి, ఎంఏ రసూల్, దేవరకొండ ప్రసాద్, హసన్, జాఫర్‌ఖాన్, కోదండమ్, పవన్, లక్ష్మణ్, మీరా, నరేష్, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీను, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**26, 33, 33, 34, 35 డివిజన్లలో గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో** 14ఏళ్ళు సీఎంగా చేసిన నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమంటూ తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలలో గిరిధర్‌రెడ్డి అక్రమ అరెస్టులకు సంబంధించిన వివరాల కరప్రతాలను ఆయా డివిజన్లలోని స్థానికులకు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు బయటలకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, పఠాన్ సాబిర్‌ఖాన్, చేజర్ల మహేష్, ఊరందూరు సురేంద్రబాబు, నెల్లూరు మురళినాయుడు, కనపర్తి గంగాధర్, కె సాయిబాబా, ఎం రఘు, అల్లాబక్షు, శైలేంద్రబాబు, హరజరత్‌నాయుడు, అరవ శ్రీను, ఎన్ మదన్‌కుమార్‌రెడ్డి, సీహెచ్ సునీల్, పురుషోత్తం యాదవ్, క్రాంతి, మురళి, శంకర్, బి రవి, ఎం మధు, ఎస్ శ్రీనివాసులు, యోగానందం, డి మల్లి, లక్ష్మిరెడ్డి, వి దయాకర్, శాంతినాయుడు, అస్లం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు విడుదలవ్వాలని అన్నదానం



**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విడుదలవ్వాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి నగరంలోని పలు గణేష్ విగ్రహాల వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు చేసి, నగరంలోని ట్రంక్‌రోడ్డులో ఉన్న లస్సీ సెంటర్‌లలో పేదలకు అన్నదానం చేశా రు. పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ నా రా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్ర మ కేసులు అన్ని తొలగిపోయి, తిరిగి ఆయన ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజ నే య స్వామి దేవస్థానంలో భాద్రపద మాస మంగళవారం ఆలయంలో స్వా మివారికి ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూ జలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. అనంతరం స్వా మివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, ప్రసాద్ స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో ఘనంగా గణనాధుని ఉత్సవాలు



**బుచ్చిరెడ్డిపాళెం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీనగర్‌లో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధి వద్ద వినాయక చవితి పురస్కరించుకొని గణనాధుని ఉత్సవాలు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్దలతో స్వామి వారికి పూజలు చేశారు. మద్యహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు.శ్రీవాసవి విఘ్నేశ్వర కమీటి వారు ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నదానం ఉభయకర్తలుగా పచ్చిపులుసు వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్ధం సుబ్బరాయుడు వ్యవహారించారు. మద్యహ్నం యువకులు ఉట్టికొట్టారు. ఈకార్యక్రమంలో గౌరవసభ్యులు ఇనుగూరు బాలయ్య, మాలేపాటి కొండయ్య, వాయిగుండ్ల శేషయ్య, దుగ్గిశెట్టి చెంచయ్య వ్యవహారించారు. కార్యక్రమాలను కమీటి మెంబర్లు ఇనుగూరు సుబ్బారావు ,రాచూరు మాల్యాద్రి, పచ్చిపులుసు సురేష్, పచిపులుసు సుమన్,, ముత్యాల శ్యామ్ సుందర్, ముత్యాల రాజశేఖర్, చెక్కా సురేంద్ర, కంటా లోకేష్, దర్శి మనోజ్, దర్శి హరీష్, అచ్యుత్ దినేష్, పువ్వాడి సుజిత్, హరిసాయి, యశ్వంత్, మాదేశ్,సుంకు మల్లికార్జున, గోనుగుంట అరుణ్, నితీష్, పొట్టిలోహిత్, జగదీష్ తదితరులు పాల్గోన్నారు.

## డిజిఎఫ్‌టి వర్చువల్ సమావేశంలో కందుకూరి



**కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త** డిజిఎఫ్‌టి న్యూఢిల్లీ వారు మంగళవారం నిర్వహించిన వర్చువల్ సమావేశంలో డిజిఎఫ్‌టి మి నిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.ఎక్స్‌పోర్టు గ్రోత్, ఇంపోర్టు తగ్గించ డానికి చేయాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగిందని కందుకూరి తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రస్తుతం ఇంపోర్టు చేసుకుం టున్న వస్తువులకు సంబంధించి, పరిశ్రమలను నెలకొల్పడం కోసం తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ఓన్ డిస్టిక్ట్ ఓన్ ప్రొడెక్ట్ స్కీంను వేగవంతంగా బలోపేతం చేయడం, డిజిఎఫ్‌టి రీజనల్ ఆఫీసులతో పాటు 150 కిలో మీటర్లలలో జోనల్ ఆఫీసులను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంజనీరింగ్, టెక్స్‌టైల్స్, ఇతర పరిశ్రమల ఎక్స్‌పోర్టు పెంచడానికి బివోటి మెంబర్లు అందరూ తగు సూచనలు ఇవ్వవడం జరిగిందని తెలియజేశారు. డిజిఎఫ్‌టి వారు వీటిని పరిశీలించి ఎక్స్‌పోర్టు అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారని తెలియజేశారు.

## రేపు వెంకట సుబ్బారెడ్డి ఉత్తర క్రియలకు ప్రముఖులు రాక



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీలో పెద్ద రైతు కుటుంబంగా పేరొందు తున్న కావలిరెడ్డి వారు అంటే నెల్లూరు జిల్లాలో తెలియని వారు లేరు. వారి సోదరులలో ఒకరైన కావలి రెడ్డి వెంకట సుబ్బారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనుచరుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సమీప బంధువు కోడూరు సర్పంచ్ కావలిరెడ్డి రంగారెడ్డి తండ్రి గత నెల 26వ తేదీన అనారోగ్యంతో హఠాత్తుగా శివైక్యమైనారు. ఈనెల 21న గురువారం కొత్తకోడూరు గ్రామంలో వారి స్వగృహంలో పెద్దకర్మ జరుగుతుందని ఆయన కుమారుడు, వైసీపీ నాయకులు కావలిరెడ్డి రంగారెడ్డి, వారి కుటుం బ సభ్యులు తెలియజేశారు.

## చంద్రబాబు నాయుడు క్షేమంగా బయటకు రావాలి




**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఈ సైకో ప్రభుత్వం కారణంగా అన్యాయంగా జైలుకు వెళ్లిన చంద్రబాబు నాయుడు క్షేమంగా తిరిగి రావాలంటూ ఆ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేపట్టినట్లు కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మసి పూసి మారేడు కాయ చేసిన విధంగా చంద్రబాబు నాయుడుకు సంబంధం లేకపోయినా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనను ఇరికించి ఈ ప్రభుత్వం జైలు పాలు చేసిందన్నారు. రోజురోజుకూ ప్రజల్లో టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఈ ముఖ్యమంత్రి ఇటువంటి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా అవి ఏమీ చంద్రబాబు నాయుడును చేయలేవని, ఆయన క్షేమంగా తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఇప్పటికే ప్రజలు తీర్మానించుకున్నారన్నారు. ఒక్కసారి అవకాశం అంటూ ఈ రాష్ట్రాన్ని ఈ ముఖ్యమంత్రి అదోగతి పాలు చేశారన్నారు. ఇప్పటికే ప్రజలు జరుగుతున్న వాస్తవాలను పూర్తిగా తెలుసుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యానుకు మరమ్మతులు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు కృష్ణచైతన్య, బాలరవి, నాటకరాణి వెంకట్, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ శేషయ్య, సాధిక్, వై. వెంకటరమణమ్మ, హరిబాబు, గోవిందు, కొండయ్య, మహేష్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## న్యాయానిదే తుది విజయం



**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త-విద్య** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు నుండి విడుదల అవడం ఖాయమని, న్యాయానిదే తుది విజయమౌతుందని తెలుగుదేశం పార్టీ నాయుక లు,మాజీ మంత్రి పొంగూరు నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని రంగనాయకులపేట దేవస్థానంలో చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ, రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్, శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని రంగనాథస్వామి దేవాలయంలో కోరుకున్నట్లు వారు తెలిపారు. చంద్రబాబుది అక్రమ అరెస్టు అని, అది జరగమెరిగిన సత్యమని, దానిని యావత్ దేశం వ్యతిరేకిస్తుందన్నారు. క్యాష్ పిటిషన్, బెయిల్ పిటిషన్‌లపై నేడు విచారణ జరుగుతుందని, న్యాయ స్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. అధర్మం విజయం తాత్కాలికమైదైనా దానిని చూసి వైసీపీ నేతలు పైశాచిక ఆనందం పొందొచ్చని అంతిమంగా ధర్మమే గెలుస్తుందన్నారు. జైలులో చంద్రబాబుకి కల్పించాల్సిన వసతులపై కల్పనలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పల్లెలు, పట్టణాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలు అన్న తేడా లేకుండా గతంలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు వంద దేశాల్లో ఉన్న కోట్లాది తెలుగువారు నిరసనలు తెలుపుతున్నారన్నారు. ఏపీలో నిర్బంధాలను అక్రమ కేసులను, లాఠీలను, తూటాలను ఎదుర్కొంటూ జనసేన కమ్యూనిస్టు పార్టీలు టీడీపీతో కలిసి చంద్రబాబుకు అండగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మాజీమంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానా యుడు, నగర అధ్యక్షుడు మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిని స్వచ్ఛ నగరం చేద్దాం - కమీషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** బుచ్చి నగర పాలక పంచాయితీ పర్యావరణ హితమైన స్వచ్ఛతతో ఉంచేందుకు ప్రజలంతా సంకల్పించాలని నగర కమీషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు.నగర చైర్పర్సన్ నేతృత్వంలో ఈకార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా " ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 ర్యాలీని నిర్వహించారు. నగరపాలక సంస్ద ఆద్వర్యంలో నగర పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది సూపర్‌వైజర్స్ పెద్దఎత్తున పాల్గోని పారిశుద్య నిర్వహణ పనులు చేపట్టారు. ఈ సందర్బంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు బహిరంగ ప్రదేశాలలో వ్యర్దాలు వేయరాదని అన్నారు. వ్యవర్దానలు భారీ స్దాయిలో తగలబెట్టరాదని ఆయన కోరారు. సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ప్రజలు బాగస్వామ్యం అవ్వాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రతి ఒక్కరు భాద్యతగా బావించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు,మున్సిఫల్ సిబ్బంది పాల్గోన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం



**వింజమూరు,సెప్టెంబర్19,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని , త్వరలోనే ప్రజలు వైసిపికి తగిన బుద్ధి చెబుతారని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. సోమవారం వింజమూరుకు వచ్చిన బొల్లినేని వెంకటరామారావ్ బాబు అరెస్ట్‌ను నిరసిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసినవిలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్‌మెంట్‌కేసు కు సంబంధించి చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని తెలుగురాష్ట్రాలే కాక దేశంలోని ప్రతి రాష్ట్రంలో ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకిస్తున్నా రన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో పరిపాలన నిబద్ధతతో చేసినందునే పక్కరాష్ట్రాలు, దేశంలో, ఇతరదేశాల్లో కూడా నిరసన తెలియజేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే టిడిపి పనిచేసిం దన్నారు. నేడు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న చర్యలు రాష్ట్ర ప్రజలు గుర్తించుకుంటారన్నారు. ఇటీవల స్కిల్ డెవలప్‌మెంట్‌కేసు విషయంపై సంస్థ ప్రతినిధులైన ఒకరు మాట్లాడుతూ ఒక ఫ్యాక్షనిస్టు అయిన వ్యక్తికి ముఖ్యమంత్రి అవకాశం ఇస్తే పరిస్థితులు ఇలాగే ఉంటాయన్నారు.

రాష్ట్రంలో గడిచిన నాలుగు న్నర ఏళ్ళలో జరిగిన పాలనను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఇప్పటికే తెలుగుదేశంపార్టీ తం పున పోటీ చేసేందుకు అభ్యర్థులు వరుసలో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగు ప్రజలు ఓటు ద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తారన్నారు. వైసిపి నేతలు టిడిపి పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఉదయగిరి సిఐ వైసిపి కి కార్యకర్తలా పనిచేస్తున్నాడన్నారు. ఎవరెన్ని చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, నాయకులు దంతులూరి వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, పల్లా శ్రీనివాసులు, కోడూరు నాగిరెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, గురజాల వాసునాయుడు , చెన్నుపాటి ప్రసాద్, చావా మహేంద్ర, మహబూబ్‌బాషా, పాములపాటి మాల్యాద్రి, ఆరికొండ శ్రీనివాసులు, పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు పోరాటమే



**నెల్లూరు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల అయ్యేంత వరకు పోరాటాలను ఆపబోమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు హెచ్చరించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీసీలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో వారు పాల్గొని, జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ కక్ష పూరితంగానే చంద్రబాబునాయుడుని అరెస్టు చేసి, జైలుకు పంపించాడని ఆరోపించారు. టీడీపీ, జనసేన కలయికతో వైసీపీలో ఓటమి భయం పట్టుకుందని, 2024లో వైసీపీ ఓటమి ఖాయమని వారు తేల్చి చెప్పారు. తమ నాయకుడు చంద్రబాబు బయటకు వచ్చే వరకు నిరంతరం దీక్షలు ఆపబోమన్నారు.

## ఘనంగా చేజర్లలో వినాయకచవితి వేడుకలు



**చేజర్ల, సెప్టెంబర్19,ప్రభాతవార్త:** చేజర్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడ వాడలా వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను ప్రతి గ్రామంలో యువత ఎక్కువగా భక్తిశ్రద్ధలతో ముందు భాగాన నిలుస్తూ ఈ వినాయక చవితి ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల పోటీలు పడి ఒకే వీధిలోనే ఎక్కువ సంఖ్యలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. మండలంలోని నాగులవెలటూరు గ్రామంలో ఆగ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వినాయక స్వామికి ఉదయానే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు. యనమదల బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నపిల్లలకు కోలాట భజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం ప్రజలందరికీ ఎంతో ఆకర్షణగా నిలిచింది. ఈకార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధివీధిన విశేష పూజలందుకున్న గణనాధుడు

**కలువాయి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వీదివీధిని గణనాదుల విగ్రహాలు ఏర్పాటు చేసి ఆదిదేవుడికి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలువాయిలోని పునగానివారి వీధిలో 19 వ సంవత్సర వినాయకచవితి వేడుకలలో భాగంగా మంగళవారం స్వామి వారి సన్నిధి నందు మహాగణపతి హోమం తోపాటు స్వామి వారికి ప్రత్యేకంగా పరిమళపుష్పాల్పలతో ప్రజలు పూజలు నిర్వహించారు.చవితి ముందురోజున స్వామి వార్లను ఆయా గ్రామాల మండల పాల వద్దకు కోలహలంగా తీసుకొని వెళ్లారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహేంద్ర ఆద్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. సాంప్రదాయ బద్దంగా మూడు రోజులపాటు నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రత్యేకిం చి గణనాదుని మండపాల వద్ద ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.



# జిల్లా స్దాయికి ఎంపికైన విద్యార్దులు



**బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార** పిల్లల ఆరోగ్యం ,పరిశుభ్రత కౌమరదశలో ఏర్పడే మార్పులు పోషకాహారం,రక్తదానం,ప్రభుత్వ ఆరోద్యపథకాలపై అవగాహన కోసం రాష్ట్ర ప్రభుత్వం క్విజ్‌పోటీలు నిర్వహిస్తున్నందని మండల విద్యాశాఖ-2 పాటపాటి వెంట రత్నం అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9,10 విద్యార్దులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఇఒ మాట్లాడుతు ప్రతి ఒక్కరు రక్తదా నం, చిరుదాన్యాలు,రుతుక్రమ శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పిల్లలకోసం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద,కంటి వెలుగు దంత సంరక్షణ,104,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు పిల్లలు తెలుసుకోవాలన్నారు. మండలస్దాయిలో పోటీలలో గెలుపొంది జిల్లా పోటీలకు ఎంపికైన బెజవాడ బుజ్జమ్మ ఉన్నత పాఠశాల బాలికలు శ్రీశ్రావ్య, లక్ష్మీకీర్తన, సంజ్ఞశ్రీ,సంజనలకు బహుమతులు అందజేసి అబినందించారు. 22 వ తేది నెల్లూరు దర్గామిట్ట బాలికోన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించి ప్రధమ,ద్వితీయ,తృతీయ స్దానంలో నిలిచిన విద్యార్దులకు 5 వేలు,4 వేలు, 3 వేలు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు డి.రవీంద్రబాబు, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుదీర్‌కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు మాదవరావు, నాగరాజు, సిఆర్‌పిలు మల్లేశ్వర్‌రెడ్డి, మహేష్,ఉన్నత పాఠశాల విద్యార్దులు పాల్గోన్నారు

# కార్పొరేషన్‌లో ఒకరికి కారుణ్య నియామకం

**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సం స్థలో హెల్త్ విభాగంలో విధులు నిర్వ హిస్తూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు జీవన భద్రత కల్పించే దిశగా కమీషనర్ వికాస్ మర్మత్ మంగళవారం కారుణ్య నియామకాల్లో భాగంగా నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన తాళ్లూరి కుమారమ్మ కుమారుడు ఇలారి జాన్సన్ బాబుకు కార్పొరేషన్ హెల్త్ విభాగంలో క్లీనర్‌గా బాధ్యతలు కల్పిస్తూ విధినిర్వహణలో అను నిత్యం బాధ్యతాయుతంగా వ్యవహారించాలని కమీషనర్ సూచించారు.

